నమస్తే తెలంగాణ
మహబూబ్‌నగర్
నారాయణపేట
10 | మహబూబ్‌నగర్, మంగళవారం 18 ఫిబ్రవరి 2025 | MAHABUBNAGAR NARAYANPET

ప్రజాబాంధవుడు కేసీఆర్

వ్యవసాయ క్షేత్రంలో మొక్క నాటి నీళ్లుపోస్తున్న నిరంజన్‌రెడ్డి దంపతులు

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 17: ప్రజా బాంధవుడు తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి వ్యవ సాయ క్షేత్రంలో సతీమణి సింగిరెడ్డి వాసంతితో కలిసి మొక్కలు నాటి రైతు కూలీలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లా డుతూ.. ఆకుపచ్చ తెలంగా ణా చేసిన ఘనుడు కేసీఆర్ అన్నారు. 14ఏండ్ల సుదీర్ఘ పోరా టంతో రాష్ట్ర సాధన, తెలం గాణ అభివృద్ధి కేసీఆర్ తోనే సాధ్యమని, మళ్లీ కేసీఆర్ రావాలని రైతులు, ప్రజలు కోరుకుం టున్నారన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో దేశంలోనే తెలంగాణను అగ్ర భాగాన నిలి పేని గుర్తు చేశారు. అలాగే జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి సింగిరెడ్డి స్వగృహంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్‌చే శారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, సీనియర్ నాయకులు లక్ష్మయ్య ఉన్నారు.

హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, రాజయ్య, బీఆర్ఎస్ నాయకులు

వర్ధిల్లు వందేళ్లు

కేసీఆర్‌కు సబ్బండ వర్గాల దీవెనలు

గోపాలపేట అమ్మచెరువు వద్ద కేసీఆర్ ప్లెక్సీలతో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న రైతులు, బీఆర్ఎస్ నేతలు

- ఉమ్మడి జిల్లాలో పండుగలా జన్మదిన వేడుకలు
- కేక్ కటింగ్‌ల జోరు.. పటాకుల మోతల హోరు
- ఊరూరా అన్నదానాలు, రక్తదానాలు, పండ్ల పంపిణీ
- పలు చోట్ల మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు
- హాజరైన మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా, మాజీ ఎమ్మెల్యేలు

మహబూ బ్‌నగర్ నెట్‌వర్క్, ఫిబ్రవరి 17 : అపర భగీర థుడు.. జనహృదయ నేత.. తెలంగాణ రాష్ట్ర సాధకుడు.. బ ంగారు తెలంగాణ స్వప్నికుడు.. గులాబీ పార్టీ బాస్ కేసీఆర్ బర్త్‌డేను ఊరూరా పండుగలా జరుపుకొన్నారు. సోమవారం జననేత నిండు నూరేండ్లు సల్లంగా ఉండాలని నీరా'జనం' పలికారు. కేసీఆర్ ఆయురా రోగ్యాలతో ఉండాలంటూ ఆల యాల్లో పూజలు చేశారు. ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ నాయ కులు భారీ కేక్‌లు కట్ చేసి.. స్వీట్లు పంపిణీ చేశారు. అన్న దా నాలు, పండ్ల పంపిణీ కార్యక్రమాలు జోరుగా కొనసాగాయి. అన్ని చోట్ల కేక్ కటిం గ్‌లు, మొక్కలు నాటే కార్యక్రమాలు కొన సాగాయి. జై కేసీఆర్.. జైజై కేసీఆర్.. కేసీఆర్ సారే రావాలి.. మ ళ్లా కారే రావాలి.. అంటూ నినా దాలు మార్మోగాయి. కేసీ ఆర్ మళ్లా సీఎం కావాలంటూ దీక్ష బూనారు. పలు చోట్ల చిత్ర ప టాలకు క్షీరాభిషేకం చేశారు. రక్త దాన శిబిరాలు నిర్వ హించి.. పటాకుల మోతలు హోరెత్తాయి. మక్తల్ నియోజకవర్గంలో కేసీఆర్ చిత్రప టానికి క్షీరా భిషేకం చేశారు. గోపాల్‌పేట మండలంలో చెరువులు, పంట పొలాల్లో రైతులు, కూలీలతో కలిసి గులాబీ పార్టీ శ్రేణులు వేడుకలో పాల్గొ న్నారు. వనపర్తిలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజ న్‌రెడ్డి దంప తులు తమ వ్యవసాయ క్షేత్రంలో మొక్కలు నాటారు. రైతు కూలీలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. తిమ్మాజిపేట మండలం ఆవంచ సమీపంలోని ఏకశిలా గణ పతి వద్ద మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మొక్కలు నాటారు. అలాగే అలంపూర్, అయిజలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రా మిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, చార కొండ మండలం జూపల్లిలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కేక్ కటిం గ్‌లో పాల్గొన్నారు. అలాగే హైదరా బాద్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ నవీ న్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, రజినీ సాయిచంద్ వేడుకల్లో పాల్గొన్నారు.

వంగూరులో డ్యాన్సులు చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నేడు ఆమనగల్లులో రైతుదీక్ష

- హాజరుకానున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఏర్పాట్లను పరిశీలించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కల్వకుర్తి, ఫిబ్రవరి 17: రైతులకు ఇచ్చిన హామీలు అమలు పరచకుం డా, రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం తీరును నిరసిస్తూ, రైతులకు అండగా నిలిచేం దుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగ ళవారం ఆమనగల్లు జూనియర్ కళా శాల సమీపంలో నిర్వహించనున్న రైతుదీ క్షకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. మహా రైతు ధ్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నారు. ఏర్పాట్లను జిల్లా అధ్యక్షుడు గు వ్వల బాలరాజు, మాజీ ఎమ్మెల్యే జైపా ల్‌యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నా యకుడు ఉప్పల వెంకటేశ్, గోళి శ్రీనివాస్‌రెడ్డి పర్య వేక్షించారు. పెద్దసం ఖ్యలో రైతులు దీక్షకు హాజరై కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. రైతు దీక్షకు వచ్చే రైతులకు మాడ్గుల రోడ్డులోని భవానీ గార్డెన్‌లో భోజన వసతి కల్పించినట్లు ఉప్పల వెంకటేశ్ తెలి పారు. ఉదయం 10 గంటలకు దీక్షా కార్యక్రమం ప్రారం భమవుతుందని, అప్పటి వరకు రైతులు సభాస్థలి వరకు చేరుకోవాలని వారు కోరారు.

జూపల్లిలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

తెలంగాణ అభివృద్ధి ప్రదాత కేసీఆర్ : జైపాల్

చారకొండ, ఫిబ్రవరి 17: తెలంగాణ అభివృద్ధి ప్రదాత తొలి సీఎం కేసీఆర్ అని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని జూపల్లిలో కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ దేశంలోని ఎక్కడా లేని విధంగా సంక్షేమ, అభివృద్ధి పథ కాలను ప్రవేశపెట్టి అండగా నిలిచారన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథ కాలు నేటికి పేదలు, అన్నివర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయాయని చెప్పారు. రైతన్నను రాజుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. అనంతరం గ్రామస్థులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌గౌడ్, బీఆర్ఎస్ మం డలాధ్యక్షుడు రవీందర్, బీఆర్ఎస్ నేతలు జగపతి, భిక్షపతి, రియాజ్, రాజు, శ్రీరాములు, రవి, శ్రీను, ప్రశాంత్, బోజయ్య పాల్గొన్నారు.

కలను సాకారం చేసిన కారణజన్ముడు



అయిజలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, నాయకులు

అలంపూర్/అయిజ, ఫిబ్రవరి 17 : తెలంగాణ జాతిని జా గృతం చేసి, దశ బ్దాల కల, తెలంగాణ రాష్ట్ర సాధనను సాకా రం చేసిన జాతి పిత తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ కారణజ న్ముడని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంక ట్రా మిరెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ సాధ కుడు, తొలి సీఎం కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరిం చుకొని సో మవారం అలంపూర్ మున్సిపాలి టీతో పాటు అయిజ బాలుర ఉన్నత పాఠశాలలో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో వృక్షార్చన, యు వజన నాయకుల ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించా రు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ప్రారంభించి, వృక్షార్చ నలో మొక్కలు నాటారు. ఆయురారోగ్యాలు ప్రసా దించాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆలయంలో ప్రత్యేక పూజలు ని ర్వ హించారు. అనంతరం జోగుళాంబ బాలబ్ర హ్మే శ్వర స్వామి ఆల యాలను దర్శిం చుకున్నారు. తిక్కవీరేశ్వరస్వామి ఆల యంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు చేశారు. మొక్క లు నాటారు. కార్య క్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నేత సంకా ష్ణం రాముడు, మాజీ ఎంపీపీలు సుందర్‌రాజు, ప్రహ్లా ద రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ దేవన్న, మాజీ వైస్ చైర్మన్ న ర్సింహులు, మాజీ జెడ్పీటీసీ చిన్న హన్మంతు, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కుర్వ పల్లయ్య, బీఆర్ఎస్ సీనియర్ నేతలు వావి లాల రంగారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, రవిరెడ్డి, మాజీ సర్పంచులు తిప్పారెడ్డి, హన్మంతరెడ్డి, భద్రయ్య, మాజీ ఎంపీటీసీలు వేణు గోపాల్‌రెడ్డి, రాముడు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రవిప్ర కాశ్, కిశోర్, రామకృష్ణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

- అలం పుల్ ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి

ఉప్పొంగిన అభిమానం

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం వనపర్తి జిల్లా ఖిల్లాఘణపురం మండల కేంద్రంలో స్థానిక నాయకులు ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. అయితే వనపర్తి నుంచి ఖిల్లాకు ఓ వృద్ధురాలు ఆర్టీసీ బస్సులో వచ్చి దిగింది. సమీపంలోనే ఫొటో కనిపించడంతో అక్కడికి వెళ్లి కేసీఆర్ చిత్రపటానికి పూలు చల్లి మొక్కింది. తర్వాత జై కేసీఆర్.. జైజై కేసీఆర్ అంటూ నినాదించింది. అనంతరం మళ్లా బస్సు ఎక్కివెళ్లిపోయింది.

ఆవంచ శివారులో ఏకశిలా గణపతి వద్ద మొక్క నాటిన లక్ష్మారెడ్డి

ప్రజల గుండెల్లో చెరగని ముద్ర : లక్ష్మారెడ్డి

తిమ్మా జీపేట, ఫిబ్రవరి 17: తెలంగాణ రాష్ట్రం సాధించిన వ్యక్తిగా, తొలి ముఖ్యమం త్రిగా ప్రజల గుండెల్లో కేసీఆర్ చెరగని ముద్ర వేసు కున్నారని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మ దిం సందర్భంగా మండ లంలోని ఆవంచలో ఐశ్వర్య గణపతి వద్ద సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాజీ మం త్రి మాట్లాడుతూ.. కేసీఆర్ ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరు పుకో వాలని ఆకాం క్షిం చారు. ఈ సందర్భంగా ఐశ్వర్య గణపతికి వేస్తున్న పైక ప్పు షెడ్ పనులను పరిశీలించి, పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోహనా చారి, విండో డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, ప్రభాకర్, ఊషన్న, వెంకటయ్య, మోహన్‌రెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో మొక్కలు నాటిన మర్రి

మాజీ ఎంపీ నివాస ఆవరణలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న మర్రి

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 17: మాజీ ఎంపీ, గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త జోగిసపల్లి సంతో ష్‌కుమార్ పిలుపు మేరకు ఆయన స్వగృహంలో గులాబీ మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. వృక్షా ర్చన కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ.. నాగర్‌కర్నూల్ నియోజకవర్గ రైతాంగం, ప్రజల తరపున కేసీఆర్‌కు జన్మ దిన శుభాకాం క్షలు తెలి పాలు. కేసీఆర్ స్ఫూర్తితో తెలంగా ణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు బీఆ ర్ఎస్ తర ఫున అండగా ఉండి పోరాటం చేద్దామని పిలు పు చ్చారు. కార్య క్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాగునీటికి రోడ్డెక్కిన రైతులు

- 'రామన్నగట్టు'ను పూర్తి చేయాలని డిమాండ్
- రోడ్డుపై బైఠా యించి గంటన్నర నిరసన

అన్నారంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న రైతులు

పాన్‌గల్, ఫిబ్రవరి 17: ఎంజీకేఎల్ఐ డిస్ట్రిబ్యూ టరీ-8, మేజర్‌కె నాల్-4 ద్వారా మండలంలోని వివిధ గ్రా మాల రైతుల పంటపొలాల కు సాగునీరు అందిం చాలని సోమవారం రైతులు ప్రధాన రోడ్డుపై బైఠా యించి ధర్నా, నిరసన చేప ట్టారు. కాల్వల్లో పూడిక తీత పనులు చేపట్ట క పోవడం, అక్కడక్కడా లింక్ కాల్వలను పూర్తి చేయకపోవడంతో సాగు నీరు అందడం లేదని రైతులు ఆగ్ర హిం చారు. అధికారులు, ప్రజాప్రతిని ధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరిం చడంతో ఈ సమస్య దాపురించిం దని వాపో యారు. అధికారులు వచ్చి కాల్వకు సంబంధిం చిన పెండింగ్ పనులు పూర్తి చేసేవరకు ధర్నా విర మిం చేది లేదని భీష్మిం చుకొని కూర్చు న్నారు. దీంతో గంటన్నర పాటు ప్రధాన రోడ్డుపై ఎక్కడి వాహనాలు అక్కడే నిలి చిపో యాయి. ఇరి గేషన్ ఈఈ మధుసూదన్‌రావు, సీఐ కృష్ణ ఘటనా స్థలానికి చేరు కొని రైతులను శాంతింప జేశారు. కాల్వ పనులు పదిరో జుల్లో పూర్తి చేసి సాగునీరు అందేలా చర్యలు చేపడ తామని ఇరిగే షన్ ఈఈ మధుసూద న్‌రావు హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విర మిం చారు. అనంతరం బీఆర్ఎస్ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు చంద్ర శేఖర్‌నా యక్ మాట్లాడుతూ.. కాల్వల పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేం దుకు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. రామన్నగట్టు రిజర్వాయర్ మంత్రి జూపల్లి కృష్ణారావు రద్దు చేయిం చాలని, రిజర్వాయర్‌పై రద్దయిన జీవోను తిరిగి పునరుద్ధ రణ చేయాలని డిమాండ్ చేశారు. కార్య క్రమంలో ఇరి గేషన్ డీఈ వెంక టరమ ణచేవి, ఎస్సై శ్రీనివా సులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బందోబస్తుతో బలవంతపు సర్వే

- సమా చారం ఇవ్వకుండానే 'పేట- కొడంగల్' భూసేకరణ సర్వే
- రైతులను వారి పొలాల వద్దకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు

మక్తల్, ఫిబ్రవరి 17: కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణపేట-కొడంగల్ ఎత్తి పోతల పథకం ఏర్పాటు లో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు ఎలాంటి ముందస్తు సమా చారం లే కుండా వారి పొలాలను లాక్కోవడానికి పటిష్టమైన పోలీస్ బం దోబ స్తుతో సర్కారు సర్వేకు సిద్ధమైంది. తమ పొలాల్లో తమకు తెలియకుండా సర్వే ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించిన రైతులపై పోలీస్ ఉన్న తాధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. సర్వేను అడ్డుకోవడానికి మీకు ఎలాంటి అధికారం లేదు.. అసలు మీరు రైతులే నా అని ప్రశ్నించి దౌర్జన్యానికి ఒడిగట్టిన ఘటన సోమ వారం మక్తల్ మండలం కాట్రేవుపల్లి వద్ద చోటుచే సుకున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 69తో నారాయణపేట-కొడంగల్ ఎత్తి పోతల పథకాన్ని ఏర్పాటు చేసేందుకు మక్తల్ మండలంలోని భూత్పూ ర్ రిజర్వాయర్ 1.31 టీఎంసీల సామర్థ్యం కలి గిన రిజ ర్వాయర్ నుంచి కొడంగల్ నియోజకవర్గానికి టీఎంసీ నీటిని ఎ త్తి పోసుకోవడానికి చేప డుతున్న భూ సేకర ణలో భూముల కో ల్పోతున్న రైతులకు ముంద స్తు సమా చారం ఇవ్వకుండా అధికా రులు పోలీస్ ప హారాలో సర్వే మొదలు పెట్టారు. మక్తల్ మం డలం కాట్రేవుపల్లికి చెందిన రైతుల భూమిని ఎత్తి పోతల పథకం నిర్మాణం కోసం భూములన్నీ తీసుకోనేం దుకు ప్రభుత్వం చేస్తు న్న టువంటి చర్యలను రైతులు అ డ్డుకోవాలని చూస్తున్నప్పటికీ రైతులను తమ పొలాల వద్దకు సైతం రానీయకుండగా మక్తల్ సీఐ చం ద్ర శేఖర్, ఎస్సై భాగ్యల క్ష్మిరెడ్డి తమ సిబ్బందితో అ డ్డు కుంటూ సర్వే పనులను పూర్తి పోలీస్ పహారాలో కొనసాగేలా పోలీసులు చర్యలు చేపట్టారు. ప్రభుత్వం నారాయ ణపేట-కొడం గల్ ఎత్తి పోతల పథకం నిర్మాణానికి సంబం ధిం చి లీడర్ సర్వేను ఇదివరకే నీటిని తీసుకునే స్థానం నుంచి చివరి పాయింట్ వ రకు సమగ్ర అధ్యయనంతో పూర్తి చేశారు. నారాయ ణపేట, కొడంగల్, మక్తల్ నియోజకవర్గంలో లక్ష ఎ కరాలకు సాగునీరు అందించేం దుకు రేవం త్‌రెడ్డి సర్కార్ రూ.3,556కోట్ల అంచ నాతో ఈ పథకాన్ని నిర్మించేం దుకు శ్రీకారం చుట్టింది. భీమా ఫేజ్ వన్‌లో అంతర్భాగ మైన భూత్పూర్ జలా శయం నుంచి నీటి ని తీసుకు నే దుకు 2014లో పరి పాలనా అనుమతులు మంజూ ర య్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కొడంగ ల్‌కు నీటిని తీసుకెళ్లాలనే లక్ష్యంతో సీఎం రేవం త్‌రెడ్డి ఎత్తి పోతల ప థకం పనులను వేగం పెంచారు. కృష్ణా జలాల నుంచి ఏడు టీఎంసీలను నారాయ ణపేట-కొడంగల్ ఎత్తి పోతల పథకా నికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో భూసేకర ణ రంగం సిద్ధం చేసింది. గతంలో నారాయ ణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా చెరు వుకు 0.9 టీఎంసీల నీటిని ప్రతిపాదించగా, నాలుగు టీఎంసీలకు పెంచారు. భూత్పూర్ రిజర్వాయర్ నుంచి నారాయ ణపేట నియోజకవర్గంలోని కా నుకుర్తి వరకు మూడుచోట్ల లిఫ్టు చేసే విధంగా, ప్రాజెక్టును రూపకల్పన చేశారు. భూత్పూర్ రిజ ర్వాయర్ నుంచి నీటిని తరలించేం దుకు మొదటి దశలో మక్తల్ మండలం కాట్రేవుపల్లి వద్ద పంప్‌హౌస్ నిర్మించేందుకు మండ లంలోని ఎర్రగానిపల్లి శివారులో 24 ఎకరాలు, కాట్రేవుపల్లి శి వారులో 31ఎకరాలు పంప్ హౌస్ నిర్మా ణానికి నీటిపారుదల శాఖ అధికారులు సర్వే చేసి ప్రభుత్వానికి నివేదికలు అందజేశా రు. ఈ పంప్‌హౌస్ నుంచి మక్తల్ నియోజకవర్గంలోని ఊ ట్కూర్ మండలం జయమ్మ చెరువుతోపాటు కాన్‌కుర్తి చెరువు ఆధునీకరణ చేసేందుకు నీటి నిల్వ పెంచేవిధంగా మొదటి దశ పనులకు రు.2,945కోట్లను ప్రభుత్వం రచించింది. ఎత్తిపోతల పథకం నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన జరగాలని సీఎం ఆదేశాలు జారీ చేయడంతో రిజర్వాయర్ నిర్మా ణంలో భూములు కోల్పో తున్న రైతులకు అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్వే చేయడానికి సిద్ధమయ్యారు. ఎత్తిపోతల పథకానికి కావా ల్సిన భూమిని సేకరించే పనిలో హద్దులు వేస్తుండడంతో రైతులు పంటలు పండిం చకునే పచ్చటి పొలాలను మాకు తెలియకుం డానే లాక్కునేవిధంగా అధికారుల వ్యవ హారం ఉందని ఆవేదన చెందుతున్నారు. మా భూమి ఎంత పోతున్నది కనీసం వివరా లన్నా.. చెప్పండని అధికారులను మొర పెట్టుకోవడానికి వెళ్తున్న రైతులను పోలీసులు అడ్డుకొని అధికారుల దగ్గరకు రానివ్వక పో వడంతో రైతులు కన్నీరుమున్నీరై ఆవేదన చెందాల్సిన పరిస్థితి త లెత్తింది. నారాయ ణపేట- కొడంగల్ ఎత్తి పోతల పథకంలో భూ మిని కోల్పోతున్న రైతులకు కనీసం భూమి కొంత పరిధిలోకి వె ళ్తుందని చెప్పే అధికారులు లేకపోవడంతో రైతులు ఏం చేయాలో తోచక దీనస్థితిలో ఉండాల్సిన పరిస్థితి తమకు వచ్చిందని వాపో తున్నారు.

సర్వే చేస్తున్న అధికారుల వద్దకు వెళ్తున్న రైతులను అడ్డుకుంటున్న పోలీసులు

నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం నిర్మాణంలో భూమిని కోల్పోతున్న రైతులకు అధికారులు ఎలాంటి సమా చారం అందిం చకుండా తమ పొలాల్లోకి రావ డానికి జీర్ణించుకో లేక ఒక యువరైతు, సర్వే నిలిపివేయాలని అధికారులను విన్న వించుకున్నప్పటికీ పట్టిం చుకోకపోవడంతో పురు గు మందు డబ్బా తీసుకొని సర్వే చేస్తున్న అధికారుల దగ్గరకు వెళ్తుండగా..

పోలీస్ పహారాలో కొనసాగిన సర్వే..

నారాయ ణపేట-కొడంగల్ ఎత్తి పోతల పథకం చేపట్టేందుకు మక్తల్ మండలం కాట్రేవుపల్లి వద్ద మొదటి దశ పంప్‌హౌస్ నిర్మాణం, భూసేకర ణకు అధికారులు చేస్తున్న సర్వే భారీ పోలీస్ బందోబస్తు మధ్య కొన సాగింది. సర్వే ప్రక్రియను నారాయణ పేట డీఎస్పీ లింగయ్య పరిశీలించి, రైతులను ఎవరినీ సర్వే చేస్తున్న అధికారుల దగ్గరకు వెళ్ల నీయకుండా నివారించారు. ఏదైనా బాధ కలిగితే పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన మాకు పోలీస్ వాళ్లే రైతులను అడ్డగించి సర్వే చేయడానికి సహకారం చేస్తున్నా రని పలు మ్ము రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

కాట్రేవుపల్లి వద్ద భారీగా మోహరించిన పోలీసులు